# వెర్రివాళ్ళ స్వర్గం

వి. వి. బి. రామారావు

ఎదురుగా ఉంటే ఆమె అరుణ బింబాధరాలపై వేలుపెట్టి లత పెదవులు మూయాలనుకున్నాడు మాధవరావు.

"నో, నో డియర్, అంతమాటనకు. పన్నెండింటికి ప్లేన్ ఉందిగా బయలుదేరి వచ్చేస్తా.... అంటే ఇంకొక నాలుగు గంటల్లో.... (త్రీ మినిట్స్ ఆఫ్) (ప్లీజ్ ఎక్స్టెండ్).... అబ్బ, ఈ ఆపరేటర్లొకటి హాయిగా మాటాడుకోనివ్వరు కదా.... లతా.... ఏమిటా ఆలోచన ?.... నో, నో, నువ్ ఈ ఎండలో ఎయిర్ పోర్టుకు రావడమెందుకూ.... అక్కడ ఎండెలా ఉందీ .... నో, నో, నాట్ నెసెసరీ,... ప్రికాషన్స్.... అబ్బే అదేం లేదు.... జ్ఞాపకం చేశానంతే.... సాయంకాలం వరకూ.... అవును. మా నాన్నగారితో చెప్పడం అంత తేలికేంకాదు.. మొన్ననే పారిస్ వెళ్ళారు. లా బోర్గెట్ ఎయిర్‌పోర్ట్‌లో బ్యాగేజి గల్లంతయిందట.... అమెరికన్ ఎక్స్‌ప్రెస్ క్రెడిట్ కార్డులు ఎటాచ్‌లో ఉన్నాయట .... ఇండియన్ కాన్సల్.... సారీ! నీ ఇష్టం. ఎండలో అంతదూరం ఎందుకని.... మీ డాడీ .... (సిక్స్ మినిట్స్) (ప్లీజ్ ఎక్స్టెండ్, డోన్ట్ ఇన్‌టరప్ట్).... సారీ ! డియర్ బొత్తిగా మెటీరియల్ మైండెడ్ ఫెలోస్ ఈ టెలిఫోన్ గర్ల్స్...మీ డాడీ... అవును పార్లమెంటు సెషన్స్....పోనీ మీ మమ్మీతో... అదంతానీకేవదిలేస్తున్నా మరి .... వెళ్ళిరానా .... నో నో నాకేం తొందరలేదు....వస్తా....బై !"

ఫోన్ పెట్టేసి ఎయిర్‌పోర్టుకి రింగ్ చేశాడు మాధవరావ్. ఢిల్లీ ఫ్లయిట్‌లో ఓ సీట్ బుక్ చెయ్యమన్నాడు.

సున్నితమైన కన్నె కంఠం.

"సారీ ? నో రూమ్ !"

తియ్యగా అడిగింది మరుసటి రోజుకు బుక్ చేయనా అని.

"ట్రై ది వి. ఐ. పి. కోటా ! ఐ విల్ వెయిట్ !"

"యస్ సర్, ఐదు నిమిషాల క్రింద కాన్సెల్ అయింది–" పేరూ ఎడ్రసూ తీసుకుంది.

* * *

"మిస్ లతా, పనుంది నాలుగింటికే వెళతానన్నారు. కారు తీసుకువెళ్ళండి!"

"నో, నో, నా కారులోనే వెళతా ! కొస్త షాపింగ్ ఉంది."

"అబ్బ, ఈ ట్రాఫిక్ ఒకటే బోర్! బషీర్‌బాగ్ జాయే అరగంట పడుతుంది క్లియర్ అవడానికి. దానికి బదులు ఊరంతా చుట్టు తిరగడం బెట

రేమో!

సరిగ్గా ఐదున్నర నిముషాల తర్వాత దొరికింది సందు.

'ఫెస్టివల్ సేల్' అని పెద్దసిల్కు బ్యానర్! అక్కడ ఆపుచేసింది కారు.

"గుడ్ ఈ వె ని ం గ్ మిస్....వాట్...."

వాక్యం పూర్తి చెయ్యనియ్యలేదు లత. ఓ షాప్‌గర్ల్ తనవైపు మైమరిచిపోయి చూస్తోంది.

ఛీ. ఈ షాప్‌గర్ల్స్ డిస్‌గస్‌టింగ్ క్రీచర్స్, కాస్త టిప్‌టాప్‌గా తయారైతే గుడ్లప్పగించి చూస్తారు. ఒక పిసరు చీర తీస్తే వాళ్ళచేత కావలసిన వస్తువులు తీయించడం అసాధ్యం. కొనడానికి వచ్చినవాళ్ళకు వెనుదిరిగిపోయి షెల్ఫ్‌లు సర్దేస్తూ ఉంటారు.

"యు వ ర్ ఆ ర్డ ర్ మిస్...." కౌంటరువద్దనుండిలేచి చక్కావచ్చింది. కానీ అంత బొట్టు పెట్టుకున్న సింధీ ఆవిడ. ఆమె నడకకి భూమి గజగజలాడుతున్నట్టనిపించింది.

ఓ కార్టన్ కేర్ ఫ్రీ, ప్లీజ్ రాప్ ఇట్....ఆఫ్టర్ షేవ్ లోషన్, ఓల్డు స్పైస్....ఓ డజన్ కేడ్ బరీ క్రిస్ప్ బార్స్ .... ట్వి న్ టీ ఎయిట్, ఫోమ్, స్పెషల్ .... నాలుగు పెయిర్స్....ఈ బ్లవు జ్ కి మేచ్....ఫెలిగ్రీసెట్స్ చూపిస్తారా....కఫ్ లింక్స్...."

నలుగురు షాప్‌గర్ల్సు చక్ర పటాకల్లా తిరుగుతున్నారు. కౌంటర్‌వద్దకు వెళ్ళిపోయి ప్రొప్రయిటర్ తన వంకే చూస్తోంది.

నీట్‌గా ప్యాక్‌చేసి ఇచ్చింది పొడుగాటి అమ్మాయి. నీరసంగా కనపడుతున్న ఆ అమ్మాయిని చూస్తే జాలివేసింది. పాపం! తను ఎంచిన రాళ్ళ గాజుల వంకే చూస్తోంది — అద్దాలవెనక మిఠాయివైపు చూస్తున్న బడి పిల్లాడిలా ఈమెకు ఓ సెట్ ప్రెజెంట్ చేస్తే.... సింధీ ఆవిడ ఏమంటుందో....

"కఫ్ లింక్స్!........ఖరీదైనవి కావాలి!"

"పెయిర్ ఫార్టీ ఎయిట్, ఫిఫ్టీ ఫైవ్!"

"ఇవి ఇవ్వండి, నా జూకు గా ఉన్నాయ్!"

"నైన్ టీ సిక్స్!"


"దట్సాల్‌రైట్! మొత్తం ఎంతయిందీ?" మడత నలగని మూడు వంద కాగితాలు బ్యాగులోంచి తీసి కౌంటరు మీద పడేసింది.

"థాంక్స్, మిస్!" అంది పొడుగాటి అమ్మాయి పేకెట్లు కారు దగ్గరకు తెస్తూ.

ఏబిడ్స్‌దాటి రాయల్ టాకీస్ గల్లీకి వచ్చింది కారు. హనుమాన్ టెకిడీ దగ్గర చెరకుగడ అమ్ముతారు.

రా షుగర్‌కేన్ రాజేష్‌కు యిష్టం. పళ్ళు గట్టిగా ఉండాలంటే చెరకు గడలూ, అలాంటి గట్టివి నమలడం చాలా అవసరమని రాజేష్ సిద్ధాంతం. నాలుగు గడలుకొని ముక్కలు కొట్టించి డిక్కీలో పడేయించింది లత.

తరవాత మజిలీ రాయల్ టాకీస్. రిజర్వేషన్ కౌంటర్ వద్దకెళ్ళి గోడ కానుకుని ఉన్న ముప్పైఆరు, ముప్పై




ఏడు సీట్లు ఏషోకి ఖాళీ ఉంటే ఆ షోకి ఇమ్మంది.

బుకింగ్ క్లార్క్ తలెత్తి తనవంక చూశాడు.

పూర్ ఫెలో ! తన మనసులోని విషయం ఎలా ఊహించగలడు ... ఇంటిదగ్గర ఆరుగురు పిల్లలూ, దోమలూ, మూసీనది మురికి కంపూ, లాస్ట్ రోలో గోడకానుకుని కూర్చుని వేళ్ళేదో వెతుకుతుండగా ఎప్పుడయినా సినిమా చూడకుండా ఆమె చెవిలో గుసగుస లాడేడా ?

రాజేష్ ఇప్పుడేం చేస్తుంటాడు ?

ఆఫీసులో వుంటాడో, ఇంటిదగ్గరే వుంటాడో ! ఒక్కమాటు ఫోన్ చేస్తే? నంబర్ డయల్ చేసింది. మానేజర్‌ను పొలైట్‌గా పెర్మిషన్ అడిగి.

కొంతసేపటికి లైనులో రాజేష్.

"ఓ డియర్.... అలిసిపోయాను.... నో, నో ఈరోజుకాదు ప్లీజ్ ! నాలుగింటినుండి షాపింగ్ అవుతూనేవుంది. మేజర్ అయిటెమ్స్ ఇంకా వుండనే ఉన్నయ్ ! చీర కొననేలేదు. ఏడడుగులు నడిస్తే చాలంటారు .... హేమా, మేరీ వస్తానన్నారు. మెల్లగా తప్పించుకున్నాను. ఎల్లుండికి టిక్కెట్లు దొరికాయి. ముప్ఫైఆరూ, ముప్ఫైఏడూ రైట్ మరివస్తా ! స్వీట్ వన్."

గడియారంవైపు చూస్తూ మెట్లు దిగువ నుంచున్నాడు మేనేజర్.

"సో కైన్డ్ ఆఫ్ యూ హియర్ ఈజ్ ది మనీ !"

రూపాయినోటు టెలిఫోన్ కింద పడేసి బయటకు నడిచింది. ఖూల్ చంద్‌లో రాజేష్‌కు గిఫ్ట్ కొనాలనుకుంది. మానేజింగ్ డైరెక్టర్

జెయిన్ బట్ట లిక్కడే కొంటా డట. ఎంత ఎలిడెంట్‌గా ఉంటాయో ? రాజేష్‌కు సర్‌ప్రైజింగ్‌గా ఇవ్వాలి. డాషింగ్ డిజైన్స్ ఎంచింది. బిల్లు రెండువందల ఎనభై అయింది. మరో మూడు మడత నలగని వందకాయితా లిచ్చి పాకెట్ పట్టుకుని బయటపడింది.

*　　*　　*

ఎంత అందంగా ఉన్నాడు! ఆ షర్టు ఎంత చక్కగా అమిరింది? రెప్ప వాల్చకుండా చూస్తోంది మంజుల.

"యూ సిల్లీ! ఏంవిటా చూపు"— నవ్వాడు కిశోర్.

"నిన్ను అలా చూస్తుంటే నాకు కాలమే తెలియదు. నిజం చెప్పు. నన్ను ప్రేమిస్తున్నావా ?"

"వాట్ ఎ క్వొశ్చెన్, డియర్ !"

"కిశోర్, నీకు యూనివర్సిటీ ఫస్టు రావాలి. వెంటనే పి. జీ. లో చేరాలి."

"అంతేనా, అసలు విషయం వదిలే శావ్ ! నాకు యూనివర్సిటీ ఫస్టు వద్దు. నీకు, నాకంటే మంచి మార్కులు రావాలి. నీకు ఛాన్స్ వస్తే, ఇద్దరం కలిసే వెళ్లొచ్చు. ఇద్దరం కలిసి సర్జరీ స్పెషలైజ్ చేద్దాం."

"నువ్ ఆరోగ్యం చూసుకోకుండా సిగరెట్లు తెగ తగలేస్తున్నావ్! కిశోర్ నీకోసం, నాకోసం కొంచెం తగ్గించు కోవూ? ప్లీజ్! అన్నయ్య నన్ను తరచి తరచి అడుగుతున్నాడు. ఆ ఫార్మాలిటీ కూడా తీర్చేసుకుంటే...."

"డోన్ట్‌వర్రీ డార్లింగ్ ! ముందు గోల్ రీచయితే, తరువాత అవన్నీ !"

— కళ్ళతోనే మాట్లాడడం నేర్చు కున్నారు మంజులా, కిశోర్!

మరి కాసేపటికి కిశోర్ వైపు చూస్తూన్న మంజుల అతనిచూపు మల్లిక వైపు తిరగడం గమనించింది.

అరే! అదేమిటి కిశోర్ మల్లికవైపు అలా చూస్తున్నాడు. మల్లికా కిశోర్ వేపే చూస్తోంది.

ఫార్మాలిటీస్ తరవాత అంటున్నాడు కొంపదీసి మోసం చెయ్యడు కదా!

మరుక్షణంలో కిశోర్ తన వంక చూశాడు.

చీ! తనెంత అపోహపడిందీ !—

— అసలు ఏ అమ్మాయి మాత్రం కిశోర్‌వైపు చూడకుండా ఎలా ఉండ గలదు?—ది మోస్టు ఛార్మింగ్ యంగ్ మ్యాన్ !

*　　*　　*

ప్రొఫెసర్ షేమియాలి మీ డయాగ్నోసిస్ తప్పులావుంది. ఏబ్డొమెన్ ఓపెన్‌చేశా.... కడుపునొప్పికి కారణం ఎపెండిసైటిస్‌కాదు. డ్యుయోడినల్ అల్సర్‌లా వుంది. ఇన్‌స్ట్రక్షన్స్ !"

"సారీ ప్రవీణ్, నేను అసిస్టెంట్ చేసిన డయాగ్నోసిస్‌ను ఆధారం చేసుకుని కాపీను థియేటర్‌కు ప్రిపేర్ చెయ్యమన్నాను. యూ ఆర్ రైట్, ప్లీజ్ పుష్ ఆన్ !"

"థాంక్స్ ! ప్రొఫెసర్ !"

డుయాడినమ్‌లోనూ అల్సర్‌కనపడ లేదు.

"బాస్ !" గట్టిగా కేకవేశాడు ప్రవీణ్ !

పక్క టేబిల్ మీద చేస్తున్న హెర్నియా అసిస్టెంట్‌కు అప్పచెప్పి

ప్రవీణ్ దగ్గర కొచ్చాడు ప్రొఫెసర్ !

మాస్క్ పెట్టుకుంటే బాస్ కళ్ళు ఇంకా మెరుస్తున్నయ్ !

ఉండి ఉండి, "సూ బర్స్ !" "ఎస్వాబ్ !" "బి. పి. నార్మల్" ఇల్లాంటి మాటలు వినవస్తున్నయ్ !

ప్రవీణ్ కి చెమటలు పడుతున్నయ్! ఆయన్ను తప్పని తనేం చేశాడు? కీస్ షీట్ తెప్పించడానికి అవకాశంలేదు. బాసేఏం చేస్తారో చూడాలి

"ప్రవీణ్, క్లోజ్ దియాబ్డో-మెన్- కౌంట్ ది స్వాబ్స్ కేర్ ఫుల్లీ - తరవాత ఆలోచిద్దాం."

మరో అయిదు నిముషాల్లో సూచర్స్ వేసేశాడు. ఇంక ఏమాత్రం ఆలస్యం చేసినా టేబిల్ డెత్, మరేమైనా ఉందా? తన గర్వవంతో, తన చొరవతో ఒక జీవాన్ని పొట్ట బెట్టుకోవలసింది.

* * * *

-"మిస్టర్ మాధవరావ్! నేను చాలా సేపయి గమనిస్తూనే ఉన్నాను. మీపని ఏం తృప్తికరంగాలేదు. పరధ్యానంగా ఉండవద్దని మీకు చాలా సార్లుచెప్పాను. ఎమ్మేలు పాసయిన వారికి చిన్న చిన్న ఉద్యోగాలియ్యవద్దని. అందుకే మొత్తు కుంటాను. మీరు ఆ డ్రాఫ్ట్స్ అన్నీ ఫైనలైజ్ చెయ్యండి. పైపయి డిస్పేచ్ అవ్వాలి అవన్నీ, ఇవాళే!"

తన ఎమ్. ఏ. మీద కసి మానేజర్ కి నిట్టూర్చాడు మాధవరావ్ !

—మేనేజింగ్ డైరెక్టర్ వస్తాడు. ప్రొడక్షన్ డేటా టైప్ చెయ్యమన్నానా? సారీ మిస్ లతా! ఆఫీసువేళల్లో పరాకుపనికిరాదు. "కాన్సన్ట్రేషన్ ఆన్ యువర్ వర్క్!"

లత కళ్ళలో నీళ్ళు తిరిగాయ్.



తెలుగులో దీన్ని గాడిద అంటారు

"నెవర్ మైండ్ బేబీ! గెట్ ఆన్ విత్ యువర్ వర్క్!" మెల్లగా చెయ్యి నొక్కి వెళ్ళిపోయాడురిసెడెంట్ డైరెక్టరు !

-గైనిక్ వార్డులో డా॥ సునీతారెడ్డి రౌండ్సుమీద వస్తోంది. వెనకాలకన్యకా పరివారం. ఓకేసు చూసి రెండు ప్రశ్న లడిగింది ఆమె. ఉగ్రురాలై పోయింది, మంజులకీ సమాధానం తెలియదనికాదు, కిటికీలోంచి ఎటోచూస్తున్నందుకు!

ఛడామడా తిట్టేసింది వార్డులో-తల కొట్టేసినట్టయింది మంజులకి.

"నువ్వింత పాడుచేస్తా వనుకోలేదు, ప్రవీణ్."

బాస్ కంఠంలో విసుగుకంటే, విచారమే ఎక్కువగా వినిపించింది.

"కారణం నా కవసరం లేదుకాని కాన్సెన్ట్రేట్ చెయ్యలేకపోతున్నావ్! ఫైనల్స్ దగ్గరి కొస్తున్నాయ్! విత్ యువర్ డ్రైవ్, చాలామీదకు రావలసిన వాడివి."

మెల్లమెల్లగా చెప్పాడు సర్జరీ ప్రొఫెసర్!